నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

బుధవారం 25 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 25, 2023

RANGAREDDY

పేజీలు : 12
PAGES







కేన్స్ సెమికాన్ పరిశ్రమ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ప్రతినిధులు

# ఎలక్ట్రానిక్ హబ్ @కొంగరకలాన్

రంగారెడ్డి జిల్లాకు మరో ఎలక్ట్రానిక్ పరిశ్రమ

ఫాక్స్‌కాన్ తరహాలో కొంగరకలాన్‌లో కేన్స్ సెమికాన్

రూ.3000కోట్లతో స్థాపించనున్న కంపెనీ ■ త్వరలో ఎలిమినేడులోనూ మరో పరిశ్రమ

రంగారెడ్డి జిల్లాలోని కొంగరకలాన్ ఎలక్ట్రానిక్ హబ్‌గా మారనున్నది. కలెక్టరేట్ సమీపంలో ఇప్పటికే చైనాకు చెందిన ప్రతినిధులు రూ.4,634కోట్లతో ఫాక్స్‌కాన్ సంస్థను ఏర్పాటు చేయగా, రూ.3000కోట్ల పెట్టుబడితో బెంగళూరుకు చెందిన పారిశ్రామిక వేత్తలు కేన్స్ సెమికాన్ అనే మరో ఎలక్ట్రానిక్ సంస్థను ప్రారంభించారు. మంగళవారం టీఎస్ఐఐసీ ఎండీ వెంకటనర్సింహారెడ్డి, రాచకొండ పోలీసు కమిషనర్ దేవేంద్రసింగ్‌చౌహాన్‌తో కలిసి భూమిపూజ చేశారు. త్వరలోనే ఎలిమినేడులోనూ మరో ఎలక్ట్రానిక్ సంస్థ ఏర్పాటు కానున్నది. కేన్స్ సెమికాన్ పరిశ్రమలో అనేకరకాల ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేయనున్నారు. ఇప్పటికే కంపెనీల ఏర్పాటు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి లభిస్తుండగా, కేన్స్ సెమికాన్‌లో వెయ్యి మందికి పైగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

8

- ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 24

# మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు

- జిల్లావ్యాప్తంగా 788 గ్రామ మహిళా సమాఖ్యలు
- మహిళా సమాఖ్య సంఘాలకు సొంత భవనాల నిర్ణయాలపై ఎస్‌హెచ్‌జీల హర్షం
- గ్రామీణ ప్రాంత మహిళల ఆర్థిక వృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు
- బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి కింద ఎస్‌హెచ్‌జీలకు రూ.వేల కోట్ల రుణాలు
- ఏటా లక్ష్యానికి మించి రుణాల మంజూరు
- స్వయం ఉపాధికి రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు రుణాలు
- ఎస్‌హెచ్‌జీలు ఎంపిక చేసుకున్న వ్యాపారంలో మెళకువలపై ప్రభుత్వం ఆధ్వర్యంలో శిక్షణ

సెంటర్ స్ప్రెడ్‌లో..

మన కోసం మ్యానిఫెస్టో

మహిళల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది. వారు ఆర్థికంగా ఎదగాలన్న సదుద్దేశంతో విలేజ్ ఎంటర్‌ప్రైజెస్ కార్యక్రమం కింద రుణాలను ఇస్తున్నది. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి కింద రుణాలను మంజూరు చేస్తూ ఆర్థిక వృద్ధికి తోడ్పాటునందిస్తున్నది. ఏటా నిర్దేశించిన లక్ష్యానికి మించి స్వయం సహాయక సంఘాలకు రుణాలను మంజూరు చేస్తున్నది. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో మహిళా సమాఖ్య సంఘాలకు సొంత భవనాలను నిర్మిస్తామని ప్రభుత్వం హామీనివ్వడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో ఒక జిల్లా సమాఖ్య ఉండగా.. మండల సమాఖ్యలు 21 ఉన్నాయి. గ్రామ సమాఖ్యలు 788 ఉన్నాయి. రుణాలను అందజేయడంతోపాటు వడ్డీ డబ్బులనూ ఏటా మాఫీ చేస్తూ వస్తున్నది. ఒక్కో సభ్యురాలికి రూ.లక్ష నుంచి రూ.4 లక్షల వరకు రుణాలను మంజూరు చేయగా, ఎంతో మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు వ్యాపారులుగా మారారు. మహిళా సంఘాలకు పనిచేసే వీవోఏలకు వేతనాలు అరకొరగానే ఉండేవి. వారి సేవలను గుర్తించిన సీఎం కేసీఆర్ వేతనాలను పెంచారు. ప్రస్తుత మ్యానిఫెస్టోలో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వడంతో బీఆర్‌ఎస్ అభ్యర్థులు ఏ గ్రామానికి వెళ్లినా హారతులు పడుతున్నారు.

– రంగారెడ్డి, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ)

## ‘పట్నం’లో క్రికెట్ స్టేడియం నిర్మిస్తాం

- రాచకొండ క్రికెట్ పేరిట టోర్నమెంట్ నిర్వహిస్తాం
- సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యా
- ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారంలో విలేకరుల సమావేశంలో అర్సనపల్లి జగన్మోహన్‌రావు

6

## చేరికల హోరు.. బీఆర్‌ఎస్ జోరు

ఉమ్మడి జిల్లాలో వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి వలసల జోరు పెరుగుతున్నది. ఏ ఊరికెళ్లినా బీఆర్‌ఎస్ అభ్యర్థులకు జనం బ్రహ్మరథం పడుతుండడంతో పాటు అభివృద్ధిలో తాము సైతం భాగస్వాములమవుతామంటూ గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారు. దీంతో ప్రతిపక్షాలకు క్యాడరే లేకుండా పోతుండడంతో ఆ పార్టీల నాయకులు కంగుతింటున్నారు. మంగళవారం ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మెతుకు ఆనంద్, మహేశ్‌రెడ్డి, అంజయ్యయాదవ్, రోహిత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డిల సమక్షంలో పలుగ్రామాల్లో వివిధ పార్టీలకు చెందినవారు బీఆర్‌ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యేలు గులాబీ కండువాలు కప్పి స్వాగతించారు.

7వ పేజీలో..

– న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ



బీఆర్‌ఎస్‌లో చేరిన బైరంపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్